నకిలీ జీఎస్టీలతో కోట్లలో లావాదేవీలు

- 30కి పైగా ఫేక్ జీఎస్టీలు
- వాణిజ్య పన్నుల శాఖ అదుపులో జగిత్యాల వాసి

జగిత్యాల అర్బన్, డిసెంబర్ 14: నకిలీ జీఎస్టీ ఖాతాలతో కోట్లల్లో లావాదేవీలు జరిపారని వాణిజ్య పన్నుల శాఖ అధికారులు జగిత్యాలకు చెందిన ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. గురువారం జగిత్యాల వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వాణిజ్య పన్నుల శాఖ హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్‌లు వేణుగోపాల్, బాలాజీ మాట్లాడారు. జగిత్యాలకు చెందిన చందసాయి హైదరాబాద్‌లోని ఓ ట్యాక్స్ కన్సల్టెంట్ వద్ద పనిచేస్తున్నాడని తెలిపారు. రద్దయిన సొసైటీల ఫోన్ నంబర్లు, మెయిల్ ఐడీలు మార్చి కోట్ల లావాదేవీలు జరిపి జీఎస్టీ క్లెయిమ్ చేశాడని వివరించారు. వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జగిత్యాలలో సాయి ఇంట్లో సోదాలు జరిపామని, ప్రాథమికంగా 30 ఫేక్ ఖాతాల ద్వారా లావాదేవీలు జరిగినట్టు గుర్తించామని పేర్కొన్నారు. విచారణ పూర్తయిన తర్వాత పూర్తి వివరాలు మీడియాకు వెల్లడిస్తామని చెప్పారు.

మంటల్లో కాలిపోతున్న కారు

కారులో మంటలు

త్రుటిలో తప్పించుకొన్న తల్లీబిడ్డ

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 14: ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి సమీపంలోని మావల మండల కేంద్రంలో గురువారం సాయంత్రం ఓ కారులో మంటలు చెలరేగాయి. ఇందులో ప్రయాణిస్తున్న తల్లీకూతురు త్రుటిలో తప్పించుకొన్నారు. ఆదిలాబాద్‌లోని టీచర్స్ కాలనీకి చెందిన రంగినేని శిల్పతన కూతురు మోక్షను మావల మండల కేంద్రంలోని స్కూల్ నుంచి కారులో తీసుకొని వస్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన శిల్ప తన కూతురుతో కలిసి వెంటనే కారు నుంచి బయటికి వచ్చేశారు. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా, వారు వచ్చి మంటలను ఆర్పివేశారు.

గురువారం జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో ధర్నా చేస్తున్న జీప్, టాటా మ్యాజిక్ అసోసియేషన్ సభ్యులు

ఫ్రీ బస్సుతో మా బతుకులు ఆగం

- 'మహాలక్ష్మి'ని రద్దు చేయాలి
- డ్రైవర్లకు జీవన భృతి చెల్లించాలి
- ఆయా జిల్లాల్లో కొనసాగుతున్న ఆటో డ్రైవర్ల నిరసనలు

నమస్తేతెలంగాణ న్యూస్‌నెట్‌వర్క్, డిసెంబర్ 14: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో తాము ఉపాధి కోల్పోతున్నామని ఆటో డ్రైవర్లు ఆందోళన చెందుతున్నారు. మహాలక్ష్మి పథకంతో తాము జీవనోపాధి కోల్పోతున్నామని, వెంటనే ఈ పథకాన్ని రద్దు చేయాలని, లేకుంటే తమకు ఉపాధి చూపాలని ఆటో డ్రైవర్లు డిమాండ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఆటో డ్రైవర్లు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ములుగు జిల్లా వెంకటాపురం (నూగూరు) మండల కేంద్రంలో ఆర్టీసీ బస్సు ఎదుట బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మంగపేట మండల కేంద్రంలో నిరసన ర్యాలీ తీశారు. కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో ఆటో యూనియన్ నాయకులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. జీవన భృతి కింద నెలకు రూ.పదివేల చొప్పున అందించాలని డిమాండ్ చేశారు. నిర్మల్‌లోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఆటోలను నిలిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. నిర్మల్ జిల్లా నర్సాపూర్(జీ), లక్ష్మణచాంద, భైంసా మండల కేంద్రాల్లో రాస్తారోకో చేశారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో వినతిపత్రం అందజేశారు. తమ ఉపాధిపై దెబ్బ కొట్టేలా తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కోరారు. పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో ఆటో యూనియన్ మండల శాఖ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుంచి ఆటో డ్రైవర్లు తరలి వచ్చి రాస్తారోకో చేశారు. జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో మేడిపల్లి ఆటో, టాటా మ్యాజిక్ అసోసియేషన్ సభ్యులు ధర్నా చేశారు. మహాలక్ష్మి పథకంతో తమ కుటుంబాలను రోడ్డున పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫైనాన్స్ ద్వారా అప్పు తీసుకొని ఆటోలు కొనుక్కున్నామని, ప్రతి నెలా కిస్తీలు ఎట్లా కట్టేదని ప్రశ్నించారు. తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ ఆయా మండలాల్లో తహసీల్దార్లకు వినతి పత్రాలు అందజేశారు.

గురువారం ములుగు జిల్లా వెంకటాపురం (నూగూరు)లో ర్యాలీ తీస్తున్న ఆటో డ్రైవర్లు

బతుకుదెరువు చూపాలి

- నేడు గ్రేటర్ డ్రైవర్ల సమావేశం

హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 14 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారని గ్రేటర్ హైదరాబాద్ ఆటో యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. దీనికి తోడు ఓలా, ఊబర్‌తో ఆటో డ్రైవర్ల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్ తమకు బతుకుదెరువు చూపాలని ఆయన డిమాండ్ చేశారు. అందులో భాగంగానే శుక్రవారం ఉదయం 11 గంటలకు ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని శ్రమశక్తి భవన్‌లో బీఎంఎస్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

ఎస్డీఎఫ్ పనులు నిలిపివేయండి

- కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశం

హైదరాబాద్, డిసెంబర్ 14 (నమస్తే తెలంగాణ): స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఎస్డీఎఫ్) కింద రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన పనులను వెంటనే నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలకు గతంలో ప్రభుత్వం ప్రత్యేక అభివృద్ధి నిధులను మంజూరు చేసింది. ఈ నిధులతో పనులు, పథకాలు కూడా కొనసాగుతున్నాయి. అయితే వీటిని వెంటనే నిలిపివేయాలని ప్రభుత్వం తాజాగా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఆయా పనులు, పథకాలు ఏ దశలో ఉన్నాయో సమగ్ర వివరాలు సేకరించాలని సూచించింది. పనులు ప్రారంభం అయ్యాయా?.. ఒకవేళ ప్రారంభమైతే ఎంత శాతం పూర్తయ్యాయి? ఎంత మేర బిల్లులు చెల్లించారు? వంటి సమగ్ర వివరాలు సేకరించాలని ఆదేశించింది. ఈ నివేదికను మూడు రోజుల్లోగా అందించాలని స్పష్టం చేసింది.

ఢిల్లీలో రాష్ట్రపతి నుంచి అవార్డు అందుకుంటున్న ఎండీ నీలం జానయ్య, పీడీ శ్రీనివాసులు

ఇంధన పరిరక్షణలో తెలంగాణకు అవార్డు

- టీఎస్ రెడ్కోకు నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు
- పురస్కారం అందజేసిన రాష్ట్రపతి

హైదరాబాద్, డిసెంబర్ 14 (నమస్తే తెలంగాణ): ఇంధన పరిరక్షణ రంగంలో తెలంగాణకు మరో జాతీయ అవార్డు వరించింది. గ్రూప్ 2లోని రాష్ట్రాల్లో తెలంగాణకు నిర్దేశిత సంస్థగా ఉన్న తెలంగాణ పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ (రెడ్కో) సర్టిఫికెట్ ఆఫ్ మెరిట్ అవార్డు అందుకున్నది. జాతీయ ఇంధన సంరక్షణ దినోత్సవం సందర్భంగా గురువారం ఢిల్లీలోని విజ్ఞానభవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి రెడ్కో మేనేజింగ్ డైరెక్టర్ నీలం జానయ్య, ఎనర్జీ కన్జర్వేషన్ పీడీ శ్రీనివాసులు అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా జానయ్య మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కర్బన ఉద్గారాల వాడకాన్ని తగ్గించేందుకు సంస్థలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా ఎనర్జీ కన్జర్వేషన్ బిల్డింగ్ కోడ్‌ను మున్సిపల్ యాక్ట్‌లో చేర్చిన రాష్ట్రంగా తెలంగాణ ఘనత సాధించిందని చెప్పారు. తెలంగాణ రెడ్కోకు జాతీయ అవార్డు దక్కడంపై రెడ్కో మాజీ చైర్మన్ వై సతీశ్‌రెడ్డి హర్షం ప్రకటించారు. తాను చైర్మన్‌గా పనిచేసిన కాలానికి వరుసగా రెండుసార్లు నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు దక్కిందని గుర్తుచేశారు.

నేటి నుంచి ఆర్టీసీలో మహిళలకు జీరో టికెట్లు

- గుర్తింపు కార్డు తప్పనిసరి
- టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్

హైదరాబాద్, డిసెంబర్ 14 (నమస్తే తెలంగాణ): 'మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం' అమలులో భాగంగా శుక్రవారం నుంచి మహిళలకు జీరో టికెట్లను జారీ చేయనున్నట్టు టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ వెల్లడించారు. మహిళలకు జీరో టికెట్ల జారీపై క్షేత్రస్థాయి అధికారులతో గురువారం ఆయన వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. ఈ ప్రయాణ సౌకర్యానికి మహిళల నుంచి విశేష స్పందన వస్తున్నదని ఎండీ సజ్జనార్ తెలిపారు. దీనిని మరింత సమర్థంగా అమలు చేసేందుకు సాఫ్ట్‌వేర్‌ను

అప్‌డేట్ చేశామని, మెషిన్ల ద్వారా జీరో టికెట్లను సిబ్బంది జారీ చేస్తారని చెప్పారు. మహిళా ప్రయాణికులు తమ వెంట ఆధార్, ఓటరు, తదితర గుర్తింపు కార్డులను వెంట తెచ్చుకోవాలని సూచించారు. స్థానికత ధ్రువీకరణ కోసం వాటిని కండక్టర్లకు చూపి, విధిగా జీరో టికెట్లను తీసుకోవాలని కోరారు. మహిళా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఈ పథకం అమలులో భాగస్వాములైన అధికారులను ఈ సందర్భంగా ఎండీ అభినందించారు. సమావేశంలో ఆర్టీసీ సీఎంవో డాక్టర్ రవీందర్, ఈడీ (ఆపరేషన్స్) మునిశేఖర్, సీటీఎం జీవన్‌ప్రసాద్, సీఈఐటీ రాజశేఖర్, ఐటీ ఏటీఎం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ రఘురాంను అభినందిస్తున్న మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

రఘురాంకు ఏఎస్ఐ లైఫ్‌టైం అవార్డు

- 83 ఏండ్ల చరిత్రలో పిన్న వయస్కుడిగా రికార్డు
- అవార్డు అందజేసిన మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

హైదరాబాద్, డిసెంబర్ 14 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వైద్యుడు, పద్మశ్రీ డాక్టర్ పీ రఘురాం మరో ఘనత సాధించారు. ద అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) ఆయనకు లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డును ఇచ్చింది. తద్వారా ఏఎస్ఐ 83 ఏండ్ల చరిత్రలో ఈ అవార్డు సాధించిన పిన్న వయస్కుడిగా రఘురాం రికార్డు సాధించారు. ఏఎస్ఐ అనేది భారతదేశంతోపాటు ఆసియా-పసిఫిక్‌లలోనే అతిపెద్ద సర్జన్ల సంఘం. ప్రపంచంలోనే రెండో పెద్ద సంఘంగా గుర్తింపు పొందింది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో జరుగుతున్న 83వ వార్షిక సదస్సులో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఈ అవార్డును డాక్టర్ రఘురాంకు అందజేశారు. ఈ సదస్సుకు దేశవ్యాప్తంగా సుమారు 6 వేల మంది సర్జన్లు హాజరయ్యారు. బుధవారం ప్రారంభమైన ఈ సదస్సు 16వ తేదీ వరకు కొనసాగనున్నది. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. డాక్టర్ రఘురాం తన నైపుణ్యంతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారని అభినందించారు. ఆయన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు అందజేసిందని, ప్రతిష్ఠాత్మక డాక్టర్ బీసీ రాయ్ నేషనల్ అవార్డు కూడా ఆయన సాధించారని గుర్తు చేశారు. ఆయన దేశ, విదేశాల్లో అందిస్తున్న సేవలు ఎంతో గొప్పవని అభినందించారు. డాక్టర్ రఘురాంతోపాటు విజయవాడకు చెందిన డాక్టర్ కే పట్టాభిరామయ్యకు కూడా లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డు దక్కింది.

ఆహారంతో పాటు శరీరంలోకి 5 విషపూరిత రసాయనాలు

- 2040 నాటికి ఆకలి కేకలు
- వ్యాపారవేత్త అశుతోష్ గార్గ్

హైదరాబాద్, డిసెంబర్ 14 (నమస్తే తెలంగాణ): మానవ శరీరంలోకి ఆహారంతో పాటే ఐదు విషపూరిత రసాయనాలు ప్రవేశిస్తున్నాయని ప్రముఖ వ్యవసాయ సంబంధ వ్యాపారవేత్త అశుతోష్ గార్గ్ అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో బయో అగ్రి ఇన్‌పుట్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆహార కొరతపై హెచ్చరికలు జారీ చేశారు. మనిషి ప్రతిరోజు 5 గ్రాముల మైక్రోప్లాస్టిక్‌ను తెలియకుండానే తింటున్నాడని తెలిపారు. 2050 నాటికి దేశ జనాభా 1.7 బిలియన్లకు చేరుకుంటుందని, దీంతో ఆహార కొరతను తీర్చేందుకు ప్రస్తుతం ఉన్న 1.66 శాతం వ్యవసాయ ఉత్పాదకత వృద్ధిని 1.75 శాతానికి పెంచాల్సి అవసరం ఉందని వివరించారు. 2040 నాటికి దేశంలో దాదాపు 79 కోట్ల మంది ప్రజలు ఆహార కొరతను ఎదుర్కొంటారని తెలిపారు.

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు స్పెసిఫికేషన్ నం. eMZ-02B/2023-24
టెండరు ప్రకటన నం. 07/23-24 (పత్రికా ప్రకటన)
దిగువ పని కొరకు అర్హత గల ఎజెన్సీల నుండి ఇ-టెండరు కొరకు టెండర్లు కోరబడుచున్నవి. క్యాపిటల్ వర్క్స్ క్రింద సికింద్రాబాద్ సర్కిల్, సికింద్రాబాద్ డివిజన్, మారేడ్‌పల్లి సబ్ డివిజన్, కార్ఖానా నెక్లస్‌లో కేటగిరీ IX క్రింద మెస్సర్స్ డిపో మేనేజర్ TSRTC, కంటోన్మెంట్ డిపో JBS, సికింద్రాబాద్, పికెట్ యొక్క Sc No. SEC 2085 యొక్క 2500 KW కనెక్టెడ్ లోడ్‌తో మొత్తం లోడ్ 2500 KVAగా చేస్తూ, 2500 KW కనెక్టెడ్ లోడ్‌తో ప్రస్తుతం గల లోడ్ 1250 KVAకు 1250 KVA అదనపు లోడ్‌తో సరఫరా పొడిగింపు'' దీనికి సంబంధించి ఏదేని తదుపరి సమాచారాన్ని వెబ్‌సైట్ www.tender.telangana.gov.in మరియు www.tssouthernpower.comలో చూడవచ్చును.
DIPR RO.No. 8657-PP/CL/ADVT/1/2023-24, Dt: 14-12-2023 సం/- చీఫ్ జనరల్ మేనేజర్, మెట్రోజోన్, హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం
O/o. రీజినల్ ఆఫీసర్, PR రీజినల్ ఆఫీస్, ఆదిలాబాద్.
NIT No. 285-293/RO PR/2023-24, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది: 13-12-2023
పనుల సంఖ్య: (09), PR రీజియన్, ఆదిలాబాద్‌లో PMGSY, DMFT 2023-24, ఫిషరీస్, CRR (Plain) 2023-24, MRR గ్రాంట్స్ గ్రాంట్‌ల క్రింద మంజూరైన (09 నెం.లు) పనుల కొరకు దిగువ సంతకదారుచే టెండర్లు కోరబడుతున్నవి. మొత్తం అంచనా వ్యయం: రూ. 2079.76 లక్షలు. టెండరు డాక్యుమెంట్లు 15-12-2023 నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్‌లో లభిస్తాయి మరియు ప్రచురణ తేది నుండి (07) రోజుల కొరకు లభిస్తాయి. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్: www.tender.telangana.gov.in నుండి పొందవచ్చును.
సం/- రీజినల్ ఆఫీసర్, PR రీజినల్ ఆఫీస్, ఆదిలాబాద్.
DIPR RO.No. 2256-DP/CL/ADVT/1/2023-24, Dt: 14-12-2023

తెలంగాణ స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్
(తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థ)
ఇ-ప్రొక్యూర్‌మెంట్-టెండరు ప్రకటన-29
టెండరు నెం.లు T151 నుండి T153/2023-24, తేది: 13-12-2023 కొరకు 03 పనులకు సివిల్ పనుల కొరకు టెండర్లు కోరబడుతున్నవి: వరుసగా టెండరు నెం.లు, జిల్లాలలోగల పనులు & మొత్తం ECV (రూ. లక్షల్లో) దిగువ విధంగా వున్నవి: T-151- సిద్దిపేట-1-34.30; T152- కరీంనగర్-1-145.21; T153-ఆదిలాబాద్-1-862.79; టెండరు నెం.లు T151/23-24 కొరకు బిడ్ దాఖలుకు చివరి తేది/సమయం: 20-12-2023/సా॥ 5.00 గం. టెండరు నెం.లు T152 & T153/23-24 కొరకు బిడ్ దాఖలుకు చివరి తేది/సమయం: 29-12-2023/సా॥ 5.00 గం.తదుపరి వివరాలను వెబ్‌సైట్: www.tender.telangana.gov.inలో చూడవచ్చును.
సం/- చీఫ్ ఇంజినీర్
DIPR RO.No. 8672-PP/CL/ADVT/1/2023-24, Dt: 14-12-2023

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర
నీటి సరఫరా & మురుగునీటి పారుదల మండలి
O/o. చీఫ్ జనరల్ మేనేజర్ (Engg), O&M వర్క్స్-II, S.R. నగర్, హైదరాబాద్-38 తెలంగాణ రాష్ట్రం.
ఇ-టెండరు ప్రకటన
ఇ-టెండరు ప్రకటన నెం. & తేది
535 /CGM(E)/O&M/C.1045mm dia MS Pipe line/2023-24, తేదీ: 21.08.2023(మరి నిలువు)
పని పేరు: O అండ్ M డివిజన్-IV, సర్కిల్-టెక్నిక్-I, ఆఫీసుల నిర్మాణ పరిధిలో APSEB ఆఫీస్ నుండి పురానాపూల్ కార్వాన్ రోడ్ వరకు అప్డేట్ మరియు అప్‌డేట్ రోటింగ్ 12mm మందం MS ప్లేట్‌తో భారీ మరియు రెన్నింగ్ పొడవైన 400mm డయా MS పైప్ రెప్లేస్‌మెంట్ కొరకు ఆఫీసుల నుండి మహాలక్ష్మి నగర్, బహదూర్ నుండి సత్యనారాయణ ఆఫీసుల రిజర్వాయర్ వరకు మెయిన్ రోడ్స్ ద్వారా (వాహనాల నుండి ఆటంకం) తప్పించడం ద్వారా పని మరియు భద్రత స్థానంలో కాళ్ళ పని చేయడం ద్వారా పని చేయడం (పని పిలుపు)
అంచనా కాంట్రాక్టు విలువ: రూ. 307.04 లక్షలు
1. మరియు టెండర్ డాక్యుమెంట్ ఆన్‌లైన్‌లో తేదీ: 14-12-2023న సా॥ 7.00 గం. నుండి అప్‌లోడ్ మరియు మరియు స్వీకరించు చివరి తేదీ: 28-12-2023న మ॥ 03.30 గం. 2. టెండరింగ్ చీఫ్ జనరల్ మేనేజర్ (Engg) పేరు & చిరునామా: చీఫ్ జనరల్ మేనేజర్ (Engg), O&M వర్క్స్-II, HMWSSB, S.R. నగర్, హైదరాబాద్-500 038. 3. సమాచారమును దిగువ పేర్కొన్న ZIP ఫార్మాట్‌లో అప్‌లోడ్ చేయడమే కాంట్రాక్టర్లు పాల్గొనడానికి కోరుకుంటున్నారు. 4. తదుపరి సమాచారం https://www.eprocurement.gov.inలో చూడగలరు.
సం/- చీఫ్ జనరల్ మేనేజర్ (Engg), O&M వర్క్స్-II, S.R. నగర్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.

ఆదిలాబాద్ రిమ్స్‌లో మెడికోలపై దాడి

- తీవ్రంగా కొట్టడంతో ఇద్దరికి గాయాలు
- నిందితులను శిక్షించాలని వైద్యవిద్యార్థుల ఆందోళన
- మాజీ ఎమ్మెల్యే జోగు మద్దతు
- విచారణకు డీఎంఈ కమిటీ ఏర్పాటు

ఆదిలాబాద్/హైదరాబాద్, డిసెంబర్ 14 (నమస్తే తెలంగాణ): ఆదిలాబాద్ రిమ్స్ హాస్టల్‌లోకి బుధవారం అర్ధరాత్రి కొందరు దుండగులు చొరబడి పలువురు వైద్యవిద్యార్థులపై దాడికి పాల్పడ్డారు. రిమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ క్రాంతికుమార్ తోపాటు బీజేపీ కార్యకర్త శివ, మరో యువకుడు వసీం కారులో అక్రమంగా వసతిగృహం ప్రాంగణంలోకి ప్రవేశించారు. కవిరాజ్ అనే మెడికో గురించి అడిగి.. ఆయనను పిలిపించి దాడి చేశారు. వారిని అడ్డుకోబోయిన మరికొందరు విద్యార్థులను కొట్టారు. తాము రిమ్స్ డైరెక్టర్ ఫ్యాన్స్ అని, డైరెక్టర్‌ను సమస్యలపై ప్రశ్నిస్తారా? అంటూ దుండగులు తమను కొట్టారని మెడికోలు తెలిపారు. ఈ ఘటనను నిరసిస్తూ రిమ్స్ మెడికోలు గురువారం ఉదయం విధులు, తరగతులు బహిష్కరించి రిమ్స్ కళాశాల ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులు మాట్లాడుతూ.. దవాఖానలో వార్డులు సరిగా లేవని డైరెక్టర్‌ను ఓ విద్యార్థి అడిగారని, రిమ్స్ డైరెక్టర్ సూచనల మేరకు అసిస్టెంట్ ప్రొఫెసర్ క్రాంతికుమార్, కొంతమంది దుండగులు తమపై దాడి చేశారని వివరించారు. అక్కడి నుంచి ఉదయం 10 గంటలకు ఆదిలాబాద్ కలెక్టరేట్‌కు చేరుకుని రోడ్డుపై బైఠాయించారు. నిందితులను శిక్షించాలని, రిమ్స్ డైరెక్టర్‌ను సస్పెండ్ చేయాలని, అసిస్టెంట్ ప్రొఫెసర్ క్రాంతికుమార్‌ను విధుల నుంచి తొలగించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రిమ్స్ డైరెక్టర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. గాయపడిన మెడికో విద్యార్థి కవిరాజ్ ఫిర్యాదు మేరకు రిమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ క్రాంతికుమార్, వసీం, శివ, ఇతరులను పోలీసులు అదుపులోకి తీసుకుని వారిపై కేసులు నమోదు చేశారు. ఇందులో శివ బీజేపీ కార్యకర్త. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్‌కు అభినందనలు తెలుపుతూ ఇటీవల శివ పలు చోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. కాగా.. ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన మెడికోల ఆందోళనకు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, ఇతర నాయకులు మద్దతు తెలిపారు. మెడికోలపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ మీడియాతో మాట్లాడుతూ.. రిమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ క్రాంతికుమార్‌ను విధుల నుంచి తొలగిస్తున్నట్టు తెలిపారు. మెడికోలపై దుండగులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ దాడిపై విచారణ జరిపేందుకు నిజామాబాద్ మెడికల్ కాలేజీకి చెందిన ప్రొఫెసర్లు డాక్టర్ శివ ప్రసాద్, డాక్టర్ వీవీ రావుతో కూడిన కమిటీని నియమిస్తూ డీఎంఈ రమేశ్‌రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఘటనపై సమగ్రంగా విచారించడంతోపాటు భవిష్యత్తులో ఇలాంటివి జరుగకుండా ఎలాంటి చర్యలు చేపట్టాలో సూచిస్తూ సమగ్ర నివేదిక రూపొందించి అందజేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

రిమ్స్ డైరెక్టర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వైద్యవిద్యార్థులు

టీఎస్‌పీఏ డైరెక్టర్ ఏఆర్ శ్రీనివాస్‌కు ఐఎస్‌వో సర్టిఫికెట్లు అందజేస్తున్న హెచ్‌వైఎం ప్రతినిధి

టీఎస్‌పీఏకి 3 అంతర్జాతీయ సర్టిఫికెట్లు

- ప్రదానం చేసిన హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సంస్థ
- క్వాలిటీ ఎడ్యుకేషన్, ఎన్విరాన్‌మెంట్, ఫుడ్‌సేఫ్టీల్లో టాప్

హైదరాబాద్, డిసెంబర్ 14 (నమస్తే తెలంగాణ): పోలీసు శిక్షణలో అత్యుత్తమ ప్రమాణాలు పాటిస్తున్న రాజా బహదూర్ వెంకట రామిరెడ్డి తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ (టీఎస్‌పీఏ)కి మూడు అంతర్జాతీయ స్థాయి సర్టిఫికెట్లు వరించాయి. అకాడమీలో క్వాలిటీ ఎడ్యుకేషన్, ఎన్విరాన్‌మెంట్, ఫుడ్ సేఫ్టీ విభాగాల్లో అత్యుత్తమ ప్రమాణాలపై హైదరాబాద్‌కు చెందిన హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సంస్థ గురువారం అకాడమీ డైరెక్టర్ ఏఆర్ శ్రీనివాస్‌కు ఐఎస్‌వో సర్టిఫికెట్లను ప్రదానం చేసింది. కొన్ని రోజులుగా అకాడమీలో నిర్వహిస్తున్న శిక్షణ, అక్కడి పర్యావరణం, వాతావరణం, ఆహార భద్రత ప్రమాణాలపై హెచ్‌వైఎం సంస్థ తనిఖీలు నిర్వహించింది. ఈ మూడు విభాగాల్లో పోలీసు అకాడమీ నాణ్యమైన ప్రమాణాలు పాటిస్తుండటంతో ఐఎస్‌వో సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. దేశంలోనే తొలిసారిగా ఒక పోలీస్ శిక్షణా సంస్థ ఈ తరహా అవార్డులను కైవసం చేసుకోవటం ఎంతో స్ఫూర్తిదాయకమని అకాడమీ డైరెక్టర్ ఏఆర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. దేశంలో ఉన్న పోలీస్ శిక్షణా సంస్థల్లో తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ అత్యుత్తమ శిక్షణా సంస్థగా గతంలో కేంద్ర హోంశాఖ నుంచి మూడు సార్లు అవార్డులు పొందినట్టు గుర్తుచేశారు. కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ శివయ్య ఆలపాటి, జాయింట్ డైరెక్టర్ నవీన్‌కుమార్ ఐపీఎస్, డిప్యూటీ డైరెక్టర్లు డాక్టర్ జానకి షర్మిళ, అనసూయ, శరత్‌చంద్ర పవార్, నర్మద, రాఘవరావు, పీ శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బండికి ఎంపీ టికెట్ ఇవ్వొద్దు!

- అహంకారమే ఆయన్ని ఓడించింది
- మళ్లీ పోటీచేస్తానని తిరుగుతున్నడు
- కరీంనగర్‌లో సీనియర్ల తిరుగుబాటు
- టికెట్ ఇవ్వొందంటూ తీర్మానం
- త్వరలో అధిష్ఠానానికి ఫిర్యాదు

కరీంనగర్, డిసెంబర్ 14 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): ఒంటెద్దు పోకడతో పార్టీని భ్రష్టుపట్టించిన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కి మరోసారి కరీంనగర్ ఎంపీ సీటు ఇవ్వొద్దని ఆ పార్టీ సీనియర్ నాయకులు అధిష్ఠానాన్ని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేశార